## క్లుప్తంగా

### అర్హులకు సంక్షేమ పథకాలు



ఎమ్మెల్యే అన్నాను సన్మానిస్తున్న నాయకులు

**కంభం:** వైఎస్సార్ సీపీ పాలనలో అర్హుల గడప వద్దకే సంక్షేమ పథకాలు చేరుతున్నాయని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు అన్నారు. కంభం-2 సచివాలయం పరిధిలో గురువారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. బస్టాండ్ సమీపంలో ఉన్న దర్గాలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను, కార్యక్రమానికి వచ్చిన ప్రజాప్రతినిధులను సర్పంచ్, స్థానిక నాయకులు సన్మానించారు. సచివాలయం పరిధిలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే.. వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరాతీశారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారుంటే వారి వివరాలు నమోదు చేసుకొని పథకాలు అందేలా చూడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, జెడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి, వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా రైతు విభాగం సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు ఆనంద్, రఫీ, నాగరాజు, రామ్మూర్తి, ఖాసింబీ, కోఆప్షన్ సలీం, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, డిష్ మున్నా, సొసైటీ చైర్మన్ ఫజుల్లా రహమాన్, ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్ వలి, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, కార్యదర్శి బ్రహ్మయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు రావూరి జనార్దన్, గోళ్ల సుబ్బరత్నం, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, నబ్బసాని సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

### మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షుడిగా బాలిరెడ్డి

**బేస్తవారిపేట:** మాజీ సైనికుల సంక్షేమ సంఘ కార్యాలయంలో నియోజకవర్గ మాజీ సైనికుల సంఘ ఎన్నికలు రాష్ట్ర యునైటెడ్ డిఫెన్స్ వెటరెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. నియోజకవర్గ మాజీ సైనికుల సంక్షేమ సంఘ గౌరవ అధ్యక్షులుగా జీసీ అంకన్న, పి.వెంకటరాజు, అధ్యక్షుడిగా బొల్లా బాలిరెడ్డి, సెక్రటరీగా కేసీహెచ్ పుల్లయ్య, ట్రెజరర్‌గా ఓబయ్య, ఉపాధ్యక్షులుగా ఎం.డేవిడ్, ఎం.వెంకటయ్య, ఎంసీ బ్రహ్మయ్య, కె.రాజారావు, కేసీహెచ్ వెంకటరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ సైనికుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

### తాగునీటి బోరు ప్రారంభం

**పెద్దారవీడు:** మండలంలో మద్దలకట్ట ఎస్సీ కాలనీలో తాగునీటి బోరును సర్పంచ్ గుంటు గాలెమ్మ గురువారం ప్రారంభించారు. ఎస్సీ కాలనీలో తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి.. బోరు వేయించి మోటార్ ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య తీర్పడంతో ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేశారు. మాజీ వైస్ సర్పంచ్ మూల సత్యనారాయణరెడ్డి, డీలర్ సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు మూల శ్రీనివాసరెడ్డి, ఏర్వ మల్లికార్జునరెడ్డి, దర్శనం యోబు, జడ్డా రాజు పాల్గొన్నారు.

### ఘన జీవామృతంతో విలువైన పోషకాలు

**ముండ్లమూరు:** రైతులు తమ పొలంలో ఘన జీవామృతాన్ని వాడితే భూమిలోని విలువైన పోషకాలతో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ ప్రభాకర్ తెలిపారు. ముండ్లమూరు ఎస్సీ కాలనీలో గురువారం ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఘనజీవామృతం తయారీపై అవగాహన కల్పించారు. స్థానికంగా దొరికే ముడి పదార్థాలతో తయారు చేసుకోవడం చేసి చూపించారు. ప్రతి రైతు తమ పొలంలో ఘన జీవామృతాన్ని వాడితే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందొచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి శిరీష, సిబ్బంది యోగేశ్వరమ్మ, పేరయ్య చౌదరి, వాణి, ఐసీఆర్పీలు, రైతులు పాల్గొన్నారు.

### మద్యం తాగి వాహనం నడిపిన కేసులో మూడు రోజుల జైలు

**ముండ్లమూరు:** మద్యం తాగి వాహనం నడిపిన కేసులో వాహనదారుడి ఐదు వేల నగదు జరిమానాతో పాటు మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్‌ఐ సంపత్‌కుమార్ తెలిపారు. మూడు రోజుల క్రితం మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. అతడిని గురువారం దర్శి కోర్టులో హాజరు పరచగా జడ్జి ఐదు వేల జరిమానాతో పాటు మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఆయన పేర్కొన్నారు.

### మధ్యాహ్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**గిద్దలూరు రూరల్:** సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గురువారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలు నెరవేర్చాలని, తమ న్యాయపరమైన కోర్కెలు నెరవేర్చాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు కుమారి, ఎస్.లక్ష్మి పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

- మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

**యర్రగొండపాలెం:** అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం జగ్జీవన్‌రాం వర్ధంతి సందర్భంగా మంత్రి హైదరాబాద్‌లోని తన నివాసం గృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు దేశ ఉప ప్రధానితో పాటు అనేక పదవులు చేపట్టిన జగ్జివన్‌రామ్ ఆ పదవులకు వన్నె తీసుకొచ్చారని పేర్కొన్నారు. సమాజంలో నెలకొన్న అసమానతలు తొలగించేందుకు పోరాడిన మహా వ్యక్తి అని, ఆయనతో పాటు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని, వారి అడుగుజాడల్లో నడవాలని మంత్రి కోరారు.

**యర్రగొండపాలెం:** అణగారిన వర్గాల ఆశా జ్యోతి, దేశ మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక కొలుకుల సెంటర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులతో పాటు వివిధ సంఘాలకు చెందిన నాయకులు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్దకు చేరి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వై.వెంకటేశ్వరరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు డి.సుబ్బారెడ్డి, త్రిపురాంతకేశ్వర ట్రస్టు బోర్డు సభ్యుడు ఎస్.వెంకటరెడ్డి, ఏకుల మునలారెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్, వివిధ సంఘాల నాయకులు చేదూరి రవికుమార్, చేదూరి కన్నా, ఎస్.సుందరరావు, పి.గురవయ్య, రాంబాబు పాల్గొన్నారు.



తాళ్లూరు: జగజ్జీవనరామ్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీపీ తాటికొండ, జెడ్పీటీసీ మారం

**ముండ్లమూరు (తాళ్లూరు):** దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవనరామ్ 37వ వర్ధంతి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డిలు ఆయన చేసిన సేవలు కొనియాడారు. వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు చార్లెస్ సర్జన్, సుమలత శ్రీకాంత్‌రెడ్డి, వలి, ఎంపీటీసీ సభ్యులు సరస్వతీ ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.



వై.పాలెంలో బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

# అన్నదాతకు అండగా వైఎస్సార్ అగ్రిల్యాబ్

**గిద్దలూరు రూరల్:** అన్నదాతలకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకొచ్చింది. రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గంలో రూ.57 లక్షలతో వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ కేంద్రాలను ప్రభుత్వం నిర్మించింది. ఈ నెల 8వ తేదీన గిద్దలూరు మార్కెట్ యార్డు ఆవరణలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రారంభించనున్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్మించిన అగ్రిల్యాబ్ పర్యవేక్షణ అధికారిగా ఏడీఏ స్థాయి అధికారి ఉంటాడు. ల్యాబ్‌లో నమూనాలు పరీక్షించేందుకు ఏఓ, ఇద్దరు ఏఈఓలు అందుబాటులో ఉంటారు. ల్యాబ్‌లో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల నమూనాలు పరీక్షించి వాటి నాణ్యత ప్రమాణాలు నిర్ధారిస్తారు. ఇన్‌పుట్ డీలర్ నగదు చెల్లించి ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు ల్యాబ్‌లో పరీక్షించుకునే వెసులుబాటు ఉంది. ల్యాబ్‌లో నిర్వహించే విత్తన పరీక్షల కోసం విత్తనాల్లో ఉన్న తేమ మొలకశాతం ఎంత మేర ఉంటుందో తెలిసిపోతుంది. పురుగుమందుల శాంపిల్స్ సేకరించి జిల్లా ల్యాబ్‌కు పంపుతారు. విత్తనాల్లో లోపంతో పంట నష్టం జరిగినప్పుడు ల్యాబ్ ద్వారా ఆకుల నమూనాలు సేకరించి పరీక్ష కోసం డీఎస్‌ఏ ల్యాబ్‌కు పంపుతారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వ్యవసాయ అధికారులు ఇన్‌పుట్ డీలర్ల నుంచి సేకరించిన నమూనాలు పరీక్ష కోసం ల్యాబ్‌కు పంపుతారు. ఇన్ని మెరుగైన సేవలను రైతులకు నిరంతరం అందుబాటులో ఉండేందుకు నియోజకవర్గంలో ప్రతి వైఎస్సార్ అగ్రిల్యాబ్ పని చేస్తుంది.



గిద్దలూరు అగ్రి టెస్టింగ్ ల్యాబ్

**అగ్రిల్యాబ్‌తో రైతులకు మేలు:**



రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునేందుకు అగ్రిల్యాబ్ ఎంతగానో తోడ్పడుతుంది. వ్యవసాయ రంగంలో ల్యాబ్ కీలక పాత్ర పోషిస్తుంది. గతంలో ప్రతి చిన్న పరీక్షకు జిల్లా కేంద్రం వెళ్లాల్సి ఉండేది. ఇప్పుడు రైతుల దగ్గరకే ల్యాబ్ రావడం ఎంతో ఉపయోగం.

షేక్ మహబూబ్ బాషా, వైఎస్సార్ అగ్రిల్యాబ్ ఇన్‌చార్జి

**రైతు ప్రభుత్వం:**



రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ రైతు ప్రభుత్వంగా పేరుగాంచింది. రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ మునుపెన్నడు లేని విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. రైతు పక్షపాత ప్రభుత్వంగా ఖ్యాతి చెందింది. రైతుల సలహాలు, సందేహాలు నివృత్తి చేసేందుకు నిరంతరం వ్యవసాయశాఖ అధికారులు అందుబాటులో ఉంటారు.

సూర్యరంగారెడ్డి, కంచిపల్లె

# అభివృద్ధిని ఓర్వలేకే అక్కసు

- మా కుటుంబంపై ఎల్లో మీడియా, కొందరు నేతలది గోబెల్స్ ప్రచారం
- నాలుగేళ్ల నుంచి జగనన్న బాటలోనే నడుస్తున్నా..
- స్వార్థపూరిత రాజకీయాలు ఏనాడూ చేయలేదు
- నా తమ్ముడు తప్పు చేసినట్లు నిరూపిస్తే చర్యలు తీసుకుంటా..
- పార్టీ నేతల సమావేశంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

**మార్కాపురం:** వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక గడిచిన నాలుగేళ్లలో మార్కాపురం నియోజకవర్గాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తున్నాం. దీనిని తట్టుకోలేని కొందరు నాయకులు, పచ్చ పత్రికలు, టీవీ చానళ్ల యాజమాన్యాలు తమ కుటుంబంపై నిరాధారమైన కథనాలను వండివార్చుతున్నారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసత్య కథనాలను నమ్మొద్దని, వాస్తవాలను గ్రహించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం మార్కాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పార్టీ మండల అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తన తమ్ముడు, మామపై కొంత మంది పనిగట్టుకుని నిరాధారమైన ఆరోపణలను పదే పదే ప్రచారం చేస్తున్నారని, ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నట్లు, కబ్జా చేస్తున్నట్లు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. పసలేని ఆరోపణలను ప్రజలు పట్టించుకోకపోవడంతో అవినీతి అంటూ పదే పదే సోషల్ మీడియా వేదికగా విషం చిమ్ముతున్నారని నిప్పులు చెరిగారు. నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు వివిధ దశలో ఉన్నాయని, ఏ ఒక్క కాంట్రాక్టర్ నుంచీ తాను కమీషన్ ఆశించలేదన్నారు. నాలుగేళ్లుగా నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్న తమపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. తన తమ్ముడు భూములు ఆక్రమించుకున్నట్లు నిరూపిస్తే తానే చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ విషయంపై కలెక్టర్‌ను కలిసి విచారణ చేపట్టాలని కోరినట్లు తెలిపారు. 50 ఏళ్ల నుంచి తన తండ్రి కేపీ కొండారెడ్డి రాజకీయాల్లో ఉన్నారని, ఇప్పటి వరకూ ఆయనపై ఎలాంటి ఆరోపణలు లేవని, తాను కూడా తండ్రి బాటలో నడుస్తున్నానన్నారు. సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా ప్రజలకు అందిస్తున్నామని, అయినప్పటికీ విష ప్రచారం చేయడం బాధ కలిగిస్తోందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో తాను రాజకీయాల్లోకి వచ్చానని, సొంత రాజకీయ ప్రయోజనాలేవీ తనకు లేవని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఏఎంసీ చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, ఎంపీపీలు అరుణా చెంచిరెడ్డి, భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, అక్కిదాసరి ఏడుకొండలు, మురళీకృష్ణ యాదవ్, పార్టీ కన్వీనర్లు నూర్జహాన్, శ్రీనివాసరెడ్డి, స్టేట్ మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేపీ రమణారెడ్డి, జి.శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్లు చెన్నారెడ్డి, పత్తి రవిచంద్ర, రామాంజులరెడ్డి, దేవస్థానం చైర్మన్లు పెనుగొండ కేశవరావు, కేశవశర్మ, పార్టీ కార్యదర్శి బొగ్గరపు శేషయ్య, కౌన్సిలర్లు డాక్టర్ కనకదుర్గ, సిరాజ్, కొత్త కృష్ణ, షెక్షావలి, బుశెట్టి నాగేశ్వరరావు, వార్డు ఇన్‌చార్జిలు ఉత్తమకుమార్, ఉస్మాన్, చెన్నకేశవులు, సతీష్, మాజీ ఎంపీపీలు ఉడుముల రామనారాయణరెడ్డి, జి.నరసింహారావు, పాదిలి శ్రీనివాసరెడ్డి, మయూరి ఖాశీం, మురారి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు మస్తాన్, రామిరెడ్డి, రమణారెడ్డి, సుభాష్‌రెడ్డి, నారాయణరెడ్డి, తలమళ్ల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల తనిఖీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో గిరిధర్‌శర్మ



చంద్రమోహన్‌ను సన్మానిస్తున్న ఎంఈఓలు

**దొనకొండ:** మండలంలోని మల్లంపేట జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, వల్లపునేనిపల్లి జనరల్, ఎస్సీ పాఠశాలను ఎంఈఓ-2 షేక్ అమీర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించి కుకింగ్ నిర్వాహకులకు సలహాలందించారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం తయారు చేయాలన్నారు.

**రాచర్ల:** ప్రతి పిల్లవాడు చదువుకునేలా చర్యలు చేపట్టాలని ఎంఈవో వి.గిరిధర్‌శర్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వంద శాతం ఎన్‌రోల్‌మెంట్ అనే అంశంపై ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, వేల్ఫేర్ అసిస్టెంట్, గ్రామ వలంటీర్లతో గురువారం ఆయన ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. ఐదేళ్ల పిల్లలను పాఠశాలల్లో ఉండేలా చూడాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను ప్రాథమికోన్నత పాఠశాలలు, 7, 8 తరగతులను పూర్తి చేసుకున్న విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. ఎంఈవో-1 శివకోటేశ్వరరావు, ఉపాధ్యాయుడు షేక్ గౌస్‌బాషా, సోమిదేవిపల్లె పంచాయతీ కార్యదర్శి శిరీష, అంగన్‌వాడీ కార్యకర్తలు, యడవల్లి వలంటీర్ బైర్ల దివాకర్ పాల్గొన్నారు.

**పుల్లలచెరువు:** విద్యార్థులు తప్పనిసరిగా జేవీకే కిట్లతో పాఠశాలకు హాజరు కావాలని ఎంఈవో శామ్యూల్ జాన్ అన్నారు. శుక్రవారం ఎంఈవో మండలంలోని చాపలమడుగు పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తప్పనిసరిగా యూనిఫాం, బూట్లు వేసుకు రావాలన్నారు.

**ముండ్లమూరు:** బదిలీపై వెళ్లిన ఎంఈఓ చంద్రమోహన్‌కు మండలంలోని ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు గురువారం సన్మానం చేశారు. చంద్రమోహన్ ఎంఈఓగా పని చేస్తూ బదిలీపై రాజంపల్లికి వెళ్లారు. ఆయనతో పాటు ఐఈఆర్‌టీ ఫిలిఫ్‌రెడ్డిలను శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ సుబ్బారావు, వెంకటేశ్వర్లు సన్మాన కార్యక్రమంలో పాల్గొని వారిని అభినందించారు. ఉపాధ్యాయులు లింగారావు, ఆఫీస్ సిబ్బంది కోటేశ్వరరావు, శాంతి పాల్గొన్నారు.

**పెద్దదోర్నాల:** జేవీకే బయోమెట్రిక్ అథంటికేషన్ 100 శాతం పూర్తి చేయాలని ఎంఈఓ మస్తాన్‌నాయక్ సూచించారు. గురువారం మండలంలోని ప్రధానోపాధ్యాయులతో ఆయన సమావేశమయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారు పాఠశాలలో చేరారో లేదో తెలుసుకుని పాఠశాలలో పేర్లు నమోదు చేయించాలన్నారు. 10వ తరగతి ఫెయిలైన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారిని తిరిగి పాఠశాలలో ప్రవేశం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులతో కలిసిన ఫొటోలను గ్రూపులో పెట్టాలన్నారు. నాడు-నేడు పనులు జరిగే పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలు చేపట్టాలన్నారు. మండల విద్యాశాఖ అధికారులు బి.మస్తాన్ నాయక్, ఎం.కొండలరావు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కళ్యాణం.. కమనీయం



మార్కాపురంలో స్వామివారికి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



వాగుమడుగులో శ్రీవారి కల్యాణ ఘట్టం

**మార్కాపురం:** శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని కంభం రోడ్డులోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వరస్వామితోపాటు ఉభయ దేవేరులను ఆలయ అర్చకులు అరుణ్‌కుమార్ శోభాయమానంగా అలంకరించారు. ఉభయ దాతలు, ఆలయ కమిటీ చైర్మన్ రావిపాటి రామారావు, ఉపాధ్యక్షుడు నిట్టూరి రమేష్, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

**కొనకనమిట్ల:** మండలంలోని వాగుమడుగు పంచాయతీ రేడగపల్లి గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అర్చకుడు విజయ్‌కాంత్‌శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ పాతకోట శ్రీనివాసులరెడ్డి పర్యవేక్షణలో అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఉభయదాతలుగా వేమిరెడ్డి నారాయణరెడ్డి, రాఘవమ్మ, వెన్నపూస పెద్దపుల్లారెడ్డి, సంతోషమ్మ, పాతకోట బాబూజీరెడ్డి, హైమవతి, పాతకోట నాగార్జునరెడ్డి, బత్తిన బాలసుబ్బారావు దంపతులు వ్యవహరించి శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆలయ ధ్వజ స్తంభం వద్ద పూజలు నిర్వహించి శ్రీవారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

### నేడు చెన్నారెడ్డిపల్లిలో వైద్యశిబిరం

**తర్లుపాడు:** మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో కందుల ఓబులరెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ కందుల గౌతమ్‌నాగిరెడ్డి తెలిపారు. జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో ఎముకలు, కీళ్ల వైద్యనిపుణులు, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గర్భిణీ స్త్రీల వైద్య నిపుణులు, దంత వైద్యులు పాల్గొని పరీక్షలు చేయడంతోపాటు మందులు అందజేస్తారని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

### రేపు పంటల బీమా పరిహారం పంపిణీ

**పొదిలి:** వైఎస్సార్ జయంతి, రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రైతులకు పంటల బీమా పరిహారం పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయాధికారి షేక్.జైనులాబ్దిన్ పేర్కొన్నారు. దిగుబడి ఆధారిత బీమా పథకం కింద 6491.58 హెక్టార్లలో కంది పంట నష్టపోయిన 5909 మంది రైతులకు రూ.23,31,34,093, వాతావరణ ఆధారిత బీమా పథకం కింద 760.94 ఎకరాల్లో పత్తి నష్టపోయిన 315 మంది రైతులకు రూ.12,78,365 మంజూరైనట్లు వివరించారు. లబ్ధిదారుల జాబితా రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

### బీమా ఉద్యోగుల వారోత్సవాలు



నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఉద్యోగులు

**గిద్దలూరు రూరల్:** అఖిత భారత బీమా ఉద్యోగుల సంఘం 72 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బీమా ఉద్యోగుల వారోత్సవాలను స్థానిక ఎల్ఐసీ కార్యాలయం ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షుడు జి.గోపీనాగరాజు ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల స్కూల్లోని చిన్నారులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసీ ప్రజల మన్ననలు పొందిన ఏకైక సంస్థ అన్నారు. ఎల్ఐసీ ఉద్యోగులు కేవీ కోటేశ్వరరావు, డి.మోహన్‌రావు, ఉమేష్‌చంద్రరెడ్డి, శరత్, పాల్గొన్నారు.

### విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



యూనిఫాం పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ తారావాణి

**పొదిలి:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం యూనిఫాం ఉచితంగా పంపిణీ చేశారు. ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో యూనిఫాం అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో కళాశాల అధ్యాపకురాలు ఎస్‌కే సకీనాబీ మెరిట్, పేద విద్యార్థులు 12 మందికి రెండు జతల చొప్పున యూనిఫాంను తన సొంత నిధులతో సమకూర్చారు. యూనిఫాంను ప్రిన్సిపాల్ తారావాణి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హబీబుల్లా బేగ్ సంస్థ చైర్మన్ కరీముల్లా బేగ్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న సురక్షను వినియోగించుకోవాలి



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న డీఎల్‌డీఓ సాయికుమార్

**రాచర్ల:** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కె.కవితా చౌదరి అన్నారు. మండలంలోని అనుమలవీడు, అనుములపల్లె గ్రామాల్లో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మండల అధికారుల సమక్షంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. అంతేగాక అనుమలవీడు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆధార్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

**నేడు రెండు గ్రామాల్లో జగనన్న సురక్ష**

**పుల్లలచెరువు:** మండలంలోని రెండు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మరియదాసు తెలిపారు. మండలంలోని పెద్ద పీఆర్‌సీ తండాలో ఒక టీం, మర్రివేములలో మరో టీం పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

**జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం**

**కొనకనమిట్ల:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని డీఎల్‌డీఓ సాయికుమార్ పేర్కొన్నారు. గురువారం గొట్లగట్టు గ్రామ సచివాలయంలో తహసీల్దార్ ప్రసాద్, ఈఓపీఆర్డీ జనార్దన్‌తో కలిసి ఆయన వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో సమీక్షించారు. డీఎల్‌డీఓ మాట్లాడుతూ.. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు కలిసి ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించాలన్నారు. వారు తెలిపే సమస్యలను గుర్తించి పరిష్కరించదగినవి అయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వలంటీర్లు చేపట్టిన జగనన్న సురక్ష పథకం సర్వే తీరును పరిశీలించారు. వీఆర్‌ఓ దిలీప్ కుమార్, కార్యదర్శి ప్రసాద్, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

### నేడు మార్కాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం

**మార్కాపురం టౌన్:** మార్కాపురం పట్టణంలోని 1వ వార్డులో సచివాలయం-1 పరిధిలో శుక్రవారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్, పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ తెలిపారు. ఉదయం 7 గంటలకు కళాశాల రోడ్డులోని చందమామ అపార్టుమెంట్ నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని కోరారు.

### ఏకలవ్య పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ పీఓ



పనులు పరిశీలిస్తున్న ప్రాజెక్టు అధికారి

**పెద్దదోర్నాల:** మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రవీంద్రారెడ్డి విద్యార్థులతో మమేకమయ్యారు. ఆయన విద్యార్థుల విద్యా ప్రమాణాలపై ఆరా తీశారు. దీంతో పాటు పదో తరగతి విద్యార్థులకు విలువైన సూచనలు అందించి రాబోయే రోజుల్లో 100 శాతం ఫలితాలు వచ్చేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని ప్రిన్సిపాల్, సిబ్బందిని ఆదేశించారు. అదనపు తరగతి గదులు నిర్మిస్తున్న ప్రాంతాన్ని ప్రాజెక్టు అధికారి సందర్శించి పనుల్లో నాణ్యత పాటించి పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ప్రిన్సిపాల్ శ్యామ్యూల్ జోబ్ పాల్గొన్నారు.